మురుగు.. పరుగు

● ఇబ్బంది పడుతున్న స్థానికులు



అల్లాపూర్ ప్రధాన రహదారిపై పారుతున్న మురుగు నీరు

అల్లాపూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని వివేకానంద నగర్, తులసినగర్ మధ్యనున్న వీధిలో మురుగు ఏరులై పారుతోంది. రోడ్డు చిన్నదిగా ఉండడం, మురుగు నీరు రహదారిపై ప్రవహిస్తుండడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన సమయంలో మాత్రమే సంబంధిత శాఖ సిబ్బంది వచ్చి శుభ్రం చేసి వెళుతున్నారు. నెల తిరిగే సరికి మళ్లీ మురుగు సమస్య పునరావృతమైతుందని, గత సోమవారం ఏకంగా ఆ మురుగు నీరు అల్లాపూర్ ప్రధాన రహదారి పైకి వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారిపై మురుగు నీరు ప్రవహించకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

స్వరూపానందేంద్ర సరస్వతికి పాదపూజ



పాదపూజకు హాజరైన భక్తులు

చందానగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతికి సోమవారం చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో పాదపూజ జరిగింది. ఈ సందర్భంగా ఆయన లక్ష్మీగణపతిస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. చాతుర్మాస్య దీక్షలో ఉన్న స్వరూపానందేంద్రకు పలువురు పాదపూజ చేశారు. కార్యక్రమంలో ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి, ఆలయ ఫౌండర్ చైర్మన్ రమణమూర్తి, ఆలయ సేవా దళం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత



గాయపడిన వారిని పరామర్శించి సరుకులు అందజేస్తున్న ఎర్రబెల్లి సతీష్‌రావు

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో ఓ షాపింగ్‌మాల్‌కు వెళ్లగా లిఫ్ట్ ప్రమాదానికి గురై జబీనా సుల్తానా, హీనా, చంద్రకళ, మహ్మద్ జుబేదాకు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు సోమవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు సాయిగౌడ్, కల్యాన్, రాజు, ఫజల్, బాలస్వామి, చంద్రశేఖర్, రహీం, కటిక రవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులో చేపట్టిన మరమ్మతు పనులను సోమవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ క్రమంలో ప్రగతినగర్ రోడ్డుకు సైతం మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ప్రధాన రహదారి అయిన ఉషాముళ్లపూడి రోడ్డుకు సైతం మరమ్మతులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

భక్తుల కోసం తాగునీటి కేంద్రం ఏర్పాట్లు



చిత్తారమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రం

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ చిత్తారమ్మ దేవాలయంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు హాజరైన భక్తులకు కూకట్‌పల్లి సెక్షన్ జలమండలి మేనేజర్ హరిశంకర్, మేనేజర్ సతీష్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి కేంద్రం ఏర్పాటు చేశారు. సిబ్బందితో కలిసి క్యూలైన్లలో ఉన్న భక్తులకు తాగునీరు అందజేశారు. ఆదివారం, సోమవారం దేవాలయంకు వచ్చిన భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆదిత్యనగర్‌లో ఉచిత వైద్యశిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు చేస్తున్న వైద్యులు

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ ఆదిత్యనగర్ కమ్యూనిటీహాల్‌లో ప్రసాద్ ఆస్పత్రి సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ టెంట్ హౌస్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్‌హౌస్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు ఇలాంటి హెల్త్‌క్యాంపులు ఎంతో అవసరమన్నారు. శిబిరంలో ఎక్స్‌రే, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.



తారానగర్ తుల్జాభవాని ఆలయ ఫలహార బండి ఊరేగింపులో బీజేపీ నేత రవికుమార్ యాదవ్ తదితరులు



తారానగర్‌లో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు



నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేసిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ తదితరులు

వైభవంగా ఫలహారం బండ్ల ఊరేగింపు

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అమ్మవారి ఆలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద భాస్కర్‌రావు, భద్రయ్య, జగదీష్‌గౌడ్, రవీందర్, నరహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట్‌లో..

మూసాపేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో..

ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమి కాలనీ, శివమ్మకాలనీ, ఇంద్రహిల్స్‌లో బోనాల సందర్భంగా నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు ఉత్సవాల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పూజలు చేసి ఊరేగింపులను ప్రారంభించారు.

శేరిలింగంపల్లిలో..

గచ్చిబౌలి, జూలై 21(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో సోమవారం ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శివసత్తుల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, డప్పుచప్పుళ్లతో కాలనీల్లో సందడి వాతావరణం నెలకొంది. తారానగర్, లింగంపల్లి, నల్లగండ్ల, కొండాపూర్ శ్రీరాంనగర్, ఆదర్శనగర్, గోపీనగర్, నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు వైభవంగా వేడుకలు జరుపుకున్నారు.

హాఫీజ్‌పేట్‌లో..

మియాపూర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతంగౌడ్ ఆధ్వర్యంలో బోనాలు, ఫలహార బండి, తొట్టేల ఊరేగింపు కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరయ్యారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమికాలనీలో ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గణేష్ నేత



వివేకానందనగర్‌లో బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి



ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం తదితరులు

యోగా విశ్వవ్యాప్తం: జగన్‌గురూజీ

హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): భారతదేశానికి చెందిన యోగా నేడు విశ్వవ్యాప్తమైందని, ఇది దేశానికి దక్కిన గౌరవమని ప్రముఖ యోగా గురు జగన్ గురూజీ అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ వాకర్స్ అండ్ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫేజ్-3లోని ధనలక్ష్మి సెంటర్ నేతాజీ పార్కులో ఐదవ యోగా సెంటర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3, 5, 6, 9 లలో మొత్తం 300 మంది ప్రతిరోజూ యోగాలో పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం యోగా గురువును ఘనంగా నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.



యోగా సెంటర్ ప్రారంభోత్సవంలో జగన్ గురూజీ

ఘనంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం



హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3లోని పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో 11 రోజుల పాటు మహారుద్రాభిషేకం, హోమాలు వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా సోమవారం ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు బండి రమేశ్ పరామర్శ



మోజేష్ ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్

హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త మోజేష్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోజేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులను కోరారు. త్వరలోనే కోలుకుంటావని మోజేష్‌కు రమేశ్ ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, సంతోష్, సలీం, శివచౌదరి, బాలరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ వాటర్ ట్యాంక్‌ల తయారీ కంపెనీ సీజ్



కంపెనీని సీజ్ చేసిన నవ్‌కార్ అసోసియేట్ న్యాయవాదులు

పేట్‌బషీరాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): దేవరాంజల్‌లోని నకిలీ వాటర్ ట్యాంకులను తయారు చేస్తున్న కంపెనీని పేట్‌బషీరాబాద్ పోలీసుల సహకారంతో నవ్‌కార్ అసోసియేట్‌కు చెందిన న్యాయవాదులు సీజ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ, 30 సంవత్సరాల నుంచి సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నీటి ట్యాంకులను అనుసరిస్తూ సుప్రీమో కంపెనీతో దేవరాంజల్‌లో జయధనలక్ష్మి కంపెనీ పేరుతో నకిలీ వాటర్ ట్యాంకులు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. సుప్రీం ఇండియా ట్రేడ్ మార్కు కాపీ రైట్స్‌ను ఉల్లంఘించినందుకు సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఢిల్లీ కమర్షియల్ కోర్టులో కేసు వేశారు. కోర్టు ఆదేశాల మేరకు నవ్‌కార్ అసోసియేట్‌కు చెందిన న్యాయవాదులు నమృతాజైన్, విజయాసోని, కృష్ణమణి, తివారుల బృందం దేవరాంజల్‌లోని జయధనలక్ష్మి కంపెనీని పేట్‌బషీరాబాద్ పోలీసుల సహాయంతో సోమవారం సీజ్ చేశారు. నకిలీ బ్రాండెడ్‌లతో మార్కెట్‌లోకి వస్తున్న వాటర్ ట్యాంకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారన్నారు.



● ఏసీపీకి సన్మానం

బాలానగర్ ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పింగళి నరేష్‌రెడ్డిని రాష్ట్ర ఓసీ సంఘం ప్రధాన కార్యదర్శి వై.భాస్కర్‌రెడ్డి ఆయన కార్యాలయంలో సోమవారం కలిసి సన్మానించారు.
- హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి)

మృత్యు తీగలు..!

● స్తంభాల వద్ద వేలాడుతున్న కేబుల్ వైర్లు
● ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు
● పట్టించుకోని అధికారులు

అల్లాపూర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): నేటి తరానికి ఇంటర్నెట్, కేబుల్ టీవీలు నిత్యావసరాలుగా మారిపోయాయి. వాటికనుగుణంగా సిటీలోని దాదాపు అన్ని ప్రాంతాలలో కేబుల్ టీవీ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు వినియోగదారులను పెంచుకునేందుకు, వ్యాపారం విస్తరించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో ఎడాపెడా కేబుళ్లు వేస్తున్నారు. కొన్ని చోట్ల అయితే బండిళ్ల కొద్దీ కేబుల్‌ను స్తంభాలకు, చెట్ల కొమ్మలకు కట్టి వదిలేయటంతో అది వాహనదారులకు, ప్రత్యేకించి ద్విచక్రవాహనదారుల పట్ల యమపాశమవుతోంది. వైర్లు వేలాడినప్పుడు ఆయా ప్రాంతంలో వెలుతురు తక్కువ ఉంటే వాహనదారుడు తప్పించుకోవడం కష్టంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో అదుపు తప్పి కిందపడి తీవ్ర గాయాలపాలవుతున్నారు. అల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలలో స్తంభాలకు, ఓ ఇంటి మీద నుంచి మరో ఇంటి మీదకు వేలాడుతున్న కేబుల్ వైర్లు ప్రమాదకరంగా మారాయి.

నిబంధనలకు నీళ్లు..

కేబుళ్ల కోసం ప్రత్యేక స్తంభాలను ఏర్పాటు చేసుకోవాలన్న నిబంధనలను పాటించకుండా విద్యుత్ శాఖ వేసిన స్తంభాలకే తమ కేబుళ్లు కట్టి కొందరు అటు జీహెచ్ఎంసీ ఇటు విద్యుత్ శాఖల అధికారులకు సవాల్ విసురుతున్నారు. దాదాపు అన్ని కాలనీలలో విద్యుత్ స్తంభాలకు కేబుళ్లు వేలాడుతుండటం కనిపిస్తుంది. కానీ అధికారుల దృష్టికి మాత్రం రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోనీ విద్యుత్ శాఖ, జీహెచ్ఎంసీ అధికారుల అనుమతులతోనే ఇవి వేస్తున్నారా అని తెలుసుకుందామని ఆంధ్రజ్యోతి ప్రయత్నించగా ఇరు శాఖల అధికారులు నీళ్లు నములుతున్నారు. పలు ప్రాంతాలలో స్తంభాలకు కేబుల్ బండిల్స్ వేలాడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు ప్రమాదాలకు కారణమవుతుందని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్‌కు అంతరాయం కలిగినప్పుడు స్తంభాలను ఎక్కాలంటే కేబుళ్లు ఇబ్బందికరంగా మారుతున్నాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను సీరియస్‌గా పరిగణించి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మూడు స్తంభాలను పెనవేసుకుని ఉన్న వైర్లు

ఈ కాలంలోనూ కేబుల్స్ ఏంటి..

వైర్‌లెస్ సంకేతాల ద్వారా ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్ దాకా సమాచారం పొందుతున్న ఈ కాలంలోనూ ఇంకా కేబుళ్ల వాడకంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. వైమాక్స్, 4జీ టెక్నాలజీతో కేబుల్ రహిత హైదరాబాద్‌ను చూడాలనుకుంటున్నామని మైండ్ స్పేస్ ఐటీ పార్క్‌లోని టెక్నోక్రాట్స్ అభిప్రాయపడుతున్నారు. నిజంగా కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌లు ఈ విషయంపై దృష్టి సారిస్తే తమ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూనే నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవచ్చు. అన్నిటికన్నా ముఖ్యమైంది కేబుళ్ల కారణంగా ప్రజల ప్రాణాలకు కలిగే హానిని నివారించవచ్చని పలువురు చెబుతున్నారు.



ఎస్వీఎన్ కాలనీలోని కూడలిలో స్తంభాలకు కట్టిన కేబుల్ వైర్లు



గాయత్రినగర్‌లో..

కఠినంగా వ్యవహరించాలి



కేబుల్ వైర్లు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులు సానుభూతి తెలుపుతున్నారే తప్ప, అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం లేదు. అధికారులు కేబుళ్ల విషయంలో కఠినంగా వ్యవహరించి నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి.

- నాగుల సత్యం, రామారావు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

సీసీటీవీ కేబుళ్లను కత్తిరిస్తున్నారు



ఇంటర్నెట్, కేబుల్ టీవీ సేవలందించేవారు పోటీ కారణంగా ఒకరి కేబుళ్లను మరొకరు కట్ చేస్తున్నారు. ఈ క్రమంలో కాలనీ నిఘా కోసం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసుకున్న సీసీటీవీ కేబుళ్లను సైతం కత్తిరిస్తున్నారు. కేబుల్ టీవీల ఆపరేటర్‌లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తమ కేబుళ్లకు కలర్ కోడ్ పాటిస్తే ఇతరుల కేబుల్స్‌ను పొరపాటున కట్ చేయాల్సిన పరిస్థితి ఉండదు.

- రోణంకి జగన్నాథం, ఎస్వీఎన్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు


పాదపూజకు హాజరైన భక్తులు

స్వరూపానందేంద్ర సరస్వతికి పాదపూజ

చందానగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతికి సోమవారం చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో పాదపూజ జరిగింది. ఈ సందర్భంగా ఆయన లక్ష్మీగణపతిస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. చాతుర్మాస్య దీక్షలో ఉన్న స్వరూపానందేంద్రకు పలువురు పాదపూజ చేశారు. కార్యక్రమంలో ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి, అలయ ఫౌండర్ చైర్మన్ రమణమూర్తి, ఆలయ సేవా దళం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


వివేకానందనగర్‌లో పారుతున్న మురుగు

మురుగు సమస్యను పరిష్కరించండి

అల్లాపూర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని వివేకానందనగర్, తులసీనగర్ మధ్య ఉన్న వీధిలో మురుగు ఏరులైపారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే సంబంధిత సిబ్బంది వచ్చి శుభ్రం చేస్తున్నారని, అయితే నెల, రెండు నెలలు తిరిగే సరికే మళ్లీ మురుగు సమస్య పునరావృతం అవుతోందని రెండు కాలనీల వాసులు చెబుతున్నారు. కనీసం నడిచేందుకు కూడా వీలు లేకుండా మురుగు పారుతోందని, గత సోమవారం అయితే మురుగు అల్లాపూర్ ప్రధాన రహదారిపైకి సైతం పారిందని స్థానికులు వాపోయారు. మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

రోడ్డు మరమ్మతుల పరిశీలన

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులో చేపట్టిన మరమ్మతు పనులను సోమవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ క్రమంలో ప్రగతినగర్ రోడ్డుకు సైతం మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ప్రధాన రహదారి అయిన ఉషాముళ్లపూడి రోడ్డుకు సైతం మరమ్మతులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


గాయపడిన వారిని పరామర్శించి సరుకులు అందజేస్తున్న సతీష్‌రావు

నిత్యావసర సరుకులు అందజేత

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో ఓ షాపింగ్‌మాల్‌కు వెళ్లగా లిఫ్ట్ ప్రమాదానికి గురై జబీనా సుల్తానా, హీనా, చంద్రకళ, మహ్మద్ జుబేదాకు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు సోమవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు సాయిగౌడ్, కల్యాన్, రాజు, ఫజల్, బాలస్వామి, చంద్రశేఖర్, రహీం, కటిక రవి తదితరులు పాల్గొన్నారు.


చిత్తారమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రం

భక్తుల కోసం తాగునీటి కేంద్రం ఏర్పాటు

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ చిత్తారమ్మ దేవాలయంలో జరుగుతున్న బోనాల ఉత్సవాలకు హాజరైన భక్తులకు కూకట్‌పల్లి సెక్షన్ జలమండలి మేనేజర్ హరిశంకర్, మేనేజర్ సతీష్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి కేంద్రం ఏర్పాటు చేశారు. సిబ్బందితో కలిసి క్యూలైన్లలో ఉన్న భక్తులకు తాగునీరు అందజేశారు. ఆదివారం, సోమవారం దేవాలయంకు వచ్చిన భక్తులు హర్షం వ్యక్తం చేశారు.


వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆదిత్యనగర్‌లో ఉచిత వైద్యశిబిరం

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ ఆదిత్యనగర్ కమ్యూనిటీహాల్‌లో ప్రసాద్ ఆస్పత్రి సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ టెంట్ హౌస్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్‌హౌస్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు ఇలాంటి హెల్త్‌క్యాంపులు ఎంతో అవసరమన్నారు. బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.

చౌరస్తా విస్తరణ ఎప్పుడో?


గుల్‌మొహర్ చౌరస్తా

- శేరిలింగంపల్లిలో అన్ని రహదారులను అభివృద్ధి చేస్తున్న అధికారులు
- గుల్‌మొహర్ చౌరస్తా వైపు కన్నెత్తి చూడని వైనం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

గచ్చిబౌలి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. వాహనదారులు నిత్యం గంటల తరబడి ట్రాఫిక్‌లోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. సమస్యను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఇటీవలి కాలంలో నియోజకవర్గంలోని ప్రధాన, అంతర్గత రహదారులపై ఉన్న దాదాపు అన్ని చౌరస్తాలను విస్తరించి అభివృద్ధి చేశారు. అయితే, గుల్‌మొహర్ చౌరస్తాను మాత్రం పట్టించుకోలేదని వాహనదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. లింగంపల్లి పరిసర ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. దానికితోడు శేరిలింగంపల్లికి అతి సమీపంలో ఉన్న రామచంద్రాపురం, పటాన్‌చెరు, అమీన్‌పూర్, తెల్లాపూర్ అనతికాలంలోనే అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి. ఈ ప్రాంతాల్లో ఎక్కువ శాతం విల్లాలు, అపార్టుమెంట్లు, బహుళ అంతస్తుల మేడలు భారీ సంఖ్యలో వెలిశాయి. ఇక్కడ నివాసం ఉండే వారంతా నగరానికి రాకపోకలు సాగించేందుకు ఈ చౌరస్తానే ప్రధాన మార్గం. మరోవైపు ఈ ప్రాంతాల నుంచి అధికంగా ఐటీ ఉద్యోగులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ట్రాఫిక్ సమస్యతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చౌరస్తాను విస్తరించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

చౌరస్తాను విస్తరించాలి



గుల్‌మొహర్ చౌరస్తాను విస్తరిస్తే ట్రాఫిక్ సమస్య కొంతవరకు తగ్గుతుంది. అయితే, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దీనిపై పలుమార్లు ఉపకమిషనర్, జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాలు ఇచ్చాం. అయినా, ఎలాంటి ఫలితం ఉండడం లేదు. పరిస్థితి ఇలానే కొనసాగితే స్థానికులతో కలిసి ధర్నా చేస్తాం. అధికారులు వెంటనే స్పందించి చౌరస్తాను విస్తరించాలి.

- రామస్వామి, మాజీ కౌన్సిలర్, లింగంపల్లి

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

ఇటీవలే బదిలీపై ఇక్కడకు వచ్చాను. చౌరస్తాను పరిశీలించి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం. లింగంపల్లి ఆర్‌ఓబీ సైతం మంజూరైంది. త్వరలోనే దానిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

- ప్రశాంతి, ఉపకమిషనర్, శేరిలింగంపల్లి


తారానగర్‌లో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు


తారానగర్ తుల్జాభవాని ఆలయ ఫలహార బండి ఊరేగింపులో బీజేపీ నేత రవికుమార్ యాదవ్ తదితరులు

వైభవంగా ఫలహారం బండ్ల ఊరేగింపు

గచ్చిబౌలి, జూలై 21(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో సోమవారం ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శివసత్తుల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, డప్పుచప్పుళ్లతో కాలనీల్లో సందడి వాతావరణం నెలకొంది. తారానగర్, లింగంపల్లి, నల్లగండ్ల, కొండాపూర్ శ్రీరాంనగర్, ఆదర్శనగర్, గోపీనగర్, నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు వైభవంగా వేడుకలు జరుపుకున్నారు.


ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమికాలనీలో ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గణేష్ నేత తదితరులు

హఫీజ్‌పేట్‌లో..

మియాపూర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతంగౌడ్ ఆధ్వర్యంలో బోనాలు, ఫలహార బండి, తొట్టేల ఊరేగింపు కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరయ్యారు.

వివేకానందనగర్‌లో..

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అమ్మవారి ఆలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద భాస్కర్‌రావు, భద్రయ్య, జగదీష్‌గౌడ్, రవీందర్, నరహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో..

ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమి కాలనీ, శివమ్మకాలనీ, ఇంద్రహిల్స్‌లో బోనాల సందర్భంగా నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు ఉత్సవాల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పూజలు చేసి ఊరేగింపులను ప్రారంభించారు.

నకిలీ వాటర్‌ట్యాంక్‌ల తయారీ కంపెనీ సీజ్


కంపెనీని సీజ్ చేసిన నవ్‌కార్ అసోసియేట్ న్యాయవాదులు

పేట్‌బషీరాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): దేవరాంజల్‌లోని నకిలీ వాటర్ ట్యాంకులను తయారు చేస్తున్న కంపెనీని పేట్‌బషీరాబాద్ పోలీసుల సహకారంతో నవ్‌కార్ అసోసియేట్‌కు చెందిన న్యాయవాదులు సీజ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ, 30 సంవత్సరాల నుంచి సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నీటి ట్యాంకులను అనుసరిస్తూ సుప్రీమో కంపెనీతో దేవరాంజల్‌లో జయధనలక్ష్మి కంపెనీ పేరుతో నకిలీ వాటర్ ట్యాంకులు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. సుప్రీం ఇండియా ట్రేడ్ మార్కు కాపీ రైట్స్‌ను ఉల్లంఘించినందుకు సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఢిల్లీ కమర్షియల్ కోర్టులో కేసు వేశారు. కోర్టు ఆదేశాల మేరకు నవ్‌కార్ అసోసియేట్‌కు చెందిన న్యాయవాదులు నమ్రతాజైన్, విజయాసోని, కృష్ణమణి, తివారుల బృందం దేవరాంజల్‌లోని జయధనలక్ష్మి కంపెనీని పేట్‌బషీరాబాద్ పోలీసుల సహాయంతో సోమవారం సీజ్ చేశారు. నకిలీ బ్రాండెడ్‌లతో మార్కెట్‌లోకి వస్తున్న నీటి నిల్వ ట్యాంకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు.

మాగంటి సంస్మరణ సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

బోరబండ, జూలై 21 (ఆంధ్రజ్యోతి): బోరబండ డివిజన్ ఎన్ఆర్ఆర్ పురం కాలనీ సైట్-3లోని పీజేఆర్ గ్రౌండ్‌లో ఈనెల 27న నిర్వహించనున్న దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద అన్నారు. సభ ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. డివిజన్ ఇన్‌చార్జి హోదాలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సభ ఏర్పాట్లపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా కె.పి.వివేకానంద మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించడమే మాగంటికి నిజమైన నివాళి అన్నారు. తనలాగే తెలుగుదేశం పార్టీ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన మాగంటి గోపీనాథ్ అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బోరబండ డివిజన్ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్, ఎం.ఆనంద్ కుమార్, ఎం.డి.సర్వర్, వి.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బోరబండ బస్టాపు వద్దనున్న పోచమ్మ ఆలయాన్ని సందర్శించారు.


సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ కార్యకర్తలతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

బోనాల వేడుకల్లో ఫ్లెక్సీ వివాదం


చించివేసిన ఫ్లెక్సీ

బంజారాహిల్స్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): బోనాల వేడుకల్లో ఫ్లెక్సీ చించివేత వివాదంగా మారింది. బోనాల సందర్భంగా సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడ అంబేడ్కర్‌నగర్‌లో వివిధ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు వెలిశాయి. స్థానికులు కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు. అంబేడ్కర్‌నగర్‌కు చెందిన న్యాయవాది ఎం.జయవర్ధన్ కూడా తన ఇంటి ప్రాంగణంలో ఫ్లెక్సీ పెట్టుకున్నాడు. అదే రోజు రాత్రి కొందరు దానిని చించేశారు. బస్తీకి చెందిన గణేశ్, విజయ్, సంజయ్ తదితరులు తన ఫ్లెక్సీని ఉద్దేశపూర్వకంగా చించివేశారని ఆరోపిస్తూ జయవర్ధన్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఓ కానిస్టేబుల్ వచ్చి విచారణ చేయగా సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ ఆదేశాల మేరకు ఫ్లెక్సీ చించేసినట్టు తేలింది. దీంతో కానిస్టేబుల్ కార్పొరేటర్‌కు ఫోన్ చేయగా తన ఆదేశాల మేరకు ఫ్లెక్సీ చించేయడం జరిగిందని, తన ఫోటో లేకుండా ఫ్లెక్సీ ఎలా పెడతారని ప్రశ్నించి ఫోన్ కట్ చేశారు. ఈ విషయంలో మాటామాట పెరిగి వాగ్వాదానికి దారి తీసింది. జయవర్ధన్ ఫ్లెక్సీ చింపిన వారితోపాటు సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్‌పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మరో ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

క్యాటరాక్ట్ రహిత నియోజకవర్గంగా జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ, జూలై 21(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌ను క్యాటరాక్ట్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సంఘ సేవకుడు డాక్టర్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. క్యాటరాక్ట్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దే నేపథ్యంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, సంఘ సేవకులతో ఎర్రగడ్డలోని కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాటరాక్ట్ సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్‌లు చేయించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందుకు నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, సంఘ సేవకులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత క్యాటరాక్ట్ ఆపరేషన్‌ను ముందుగా ఎర్రగడ్డ డివిజన్ నుంచి ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, సంఘ సేవకులు ఎర్ర కృష్ణ కుమార్, మొహ్మద్ మోసిన్ ఖురేషి, సుబ్రహ్మణ్యం రాజు, చౌదరి, రజినీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మోజేష్ ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న బండి రమేశ్

కాంగ్రెస్ కార్యకర్తకు బండి రమేశ్ పరామర్శ

హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త మోజేష్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోజేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులను కోరారు. త్వరలోనే కోలుకుంటావని మోజేష్‌కు రమేశ్ ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, సంతోష్, సలీం, శివచౌదరి, బాలరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.


యోగా సెంటర్ ప్రారంభోత్సవంలో జగన్ గురూజీ తదితరులు

యోగా విశ్వవ్యాప్తం: జగన్‌గురూజీ

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): భారతదేశానికి చెందిన యోగా నేడు విశ్వవ్యాప్తమైందని, ఇది దేశానికి దక్కిన గౌరవమని ప్రముఖ యోగా గురు జగన్ గురూజీ అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ వాకర్స్ అండ్ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫేజ్-3లోని ధనలక్ష్మి సెంటర్ నేతాజీ పార్కులో ఐదవ యోగా సెంటర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3, 5, 6, 9 లలో మొత్తం 300 మంది ప్రతిరోజూ యోగాలో పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం యోగా గురువును ఘనంగా నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం

హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3లోని పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో 11 రోజుల పాటు మహారుద్రాభిషేకం, హోమాలు వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా సోమవారం ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

విద్యుత్ వైర్లు చోరీ

పేట్‌బషీరాబాద్, జూలై 21(ఆంధ్రజ్యోతి): అపార్టుమెంట్ స్టోర్ రూమ్‌లో దాచి పెట్టిన విద్యుత్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ పద్మానగర్ ఫేజ్-2లోని అపార్టుమెంట్ స్టోర్ రూమ్‌లో లక్ష రూపాయాల విలువ చేసే వైర్లను ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారు. అపార్టుమెంట్ సూపర్‌వైజర్‌గా పనిచేసే బాబూగౌడ్ సోమవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాబూగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

షాపూర్‌నగర్ మార్కెట్ ఏర్పాటుకు ఆంజనేయులు కృషి

- ఎమ్మెల్యే వివేకానంద

గాజులరామారం, జూలై 21(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ మార్కెట్ ఏర్పాటుకు గుమ్మడి ఆంజనేయులు చేసిన కృషి మరువలేనిదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలో సోమవారం నిర్వహించిన గుమ్మడి ఆంజనేయులు దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, జీడిమెట్ల పారిశ్రామికవాడలో నాడు కార్మికుల ఆకలిని తీర్చిన గొప్ప వ్యక్తి గుమ్మడి ఆంజనేయులు అని కొనియాడారు. పేదల అభ్యున్నతి కోసం ఆంజనేయులు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారా యణ, మాజీ కార్పొరేటర్ బట్టి కృష్ణ, వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సిద్ధిక్, సురేశ్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నళ్లకు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


పనిచేస్తున్న ట్రాఫిక్ సిగ్నల్స్

కుత్బుల్లాపూర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్లలోని షాపూర్‌నగర్ ఉషోదయ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్‌కు అధికారులు మరమ్మతులు చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయకపోవడంపై ఈ నెల 14న "ముందుకు వెళ్లాలా.. వద్దా..?" అనే శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. దీనిపై స్పందించిన ట్రాఫిక్ అధికారులు కిందికి వేలాడుతున్న సిగ్నల్స్‌ను సరిచేసి పనిచేసేలా చేశారు. సమస్య పరిష్కారంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

పార్కును అభివృద్ధి చేయరా..?


పార్కులో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

పేట్‌బషీరాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచిన పార్కు అభివృద్ధికి నోచుకోవడం లేదు. కొంపల్లి పురపాలక సంఘం ఎన్‌సీఎల్‌నార్త్‌లోని పార్కులో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోయి విషసర్పాలకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. చెత్త పేరుకుపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది. సంబంధిత అధికారులు స్పందించి పార్కును అభివృద్ధి చేసి పిల్లలకు ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే బాగుటుందని స్థానికులు కోరుతున్నారు.


రోడ్డుపై నిలిచిన డీసీఎం


వాకర్ సాయంతో ఆస్పత్రికి వెళ్తున్న ఓ వృద్ధురాలు

గుంతలో పడిన డీసీఎం.. గంటకు పైగా ట్రాఫిక్‌జామ్

నిజాంపేట్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అంబేడ్కర్ విగ్రహం సమీపంలోని స్మార్ట్ బజార్ వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలో డీసీఎం కూరుకుపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. స్మార్ట్ బజార్‌కు సరుకులతో వచ్చిన సదరు డీసీఎంను డ్రైవర్ రివర్స్ తీసే క్రమంలో రోడ్డుపై ఉన్న గుంతలో పడింది. గుంతలో నుంచి డీసీఎంను బయటకు తీసేందుకు డ్రైవర్ చేసిన ప్రయత్నం విఫలమైంది. రోడ్డు మధ్యలో డీసీఎం నిలిచిపోవడంతో భారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఓ వృద్ధురాలు కారులో ఆస్పత్రికి వెళుతూ ట్రాఫిక్‌లో చిక్కుకుంది. ఆస్పత్రికి వెళ్లేందుకు ఆలస్యమవుతుండడంతో చేసేదేమి లేక వాకర్ సాయంతో నడుచుకుంటూ వెళ్లింది. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వాహనాలను దారి మళ్లించడంతో ట్రాఫిక్ జామ్ నుంచి వాహనదారులు ఉపశమనం పొందారు.


పాదపూజకు హాజరైన భక్తులు

స్వరూపానందేంద్ర సరస్వతికి పాదపూజ

చందానగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతికి సోమవారం చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో పాదపూజ జరిగింది. ఈ సందర్భంగా ఆయన లక్ష్మీగణపతిస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. చాతుర్మాస్య దీక్షలో ఉన్న స్వరూపానందేంద్రకు పలువురు పాదపూజ చేశారు. కార్యక్రమంలో ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి, ఆలయ ఫౌండర్ చైర్మన్ రమణమూర్తి, ఆలయ సేవా దళం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులో చేపట్టిన మరమ్మతు పనులను సోమవారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ క్రమంలో ప్రగతినగర్ రోడ్డుకు సైతం మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ప్రధాన రహదారి అయిన ఉషాముళ్లపూడి రోడ్డుకు సైతం మరమ్మతులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


గాయపడిన వారిని పరామర్శించి సరుకులు అందజేస్తున్న సతీష్‌రావు

నిత్యావసర సరుకులు అందజేత

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో ఓ షాపింగ్‌మాల్‌కు వెళ్లగా లిఫ్ట్ ప్రమాదానికి గురై జబీనా సుల్తానా, హీనా, చంద్రకళ, మహ్మద్ జుబేదాకు గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు సోమవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు సాయిగౌడ్, కల్యాన్, రాజు, ఫజల్, బాలస్వామి, చంద్రశేఖర్, రహీం, కటిక రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యనగర్‌లో ఉచిత వైద్యశిబిరం

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ ఆదిత్యనగర్ కమ్యూనిటీహాల్‌లో ప్రసాద్ ఆస్పత్రి సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ టెంట్ హౌస్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్‌హౌస్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు ఇలాంటి హెల్త్‌క్యాంపులు ఎంతో అవసరమన్నారు. బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.

డ్రైనేజీ వేశారు.. రోడ్డు మరిచారు

- మహాదేవపురంలో సగం రోడ్డే వాడకం
- ఎనిమిది నెలలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు


రోడ్డు నిర్మించాలని ప్రజావాణిలో గాజులరామారం డీసీకి వినతిపత్రం అందజేస్తున్న మహాదేవపురం కాలనీ అసోసియేషన్ సభ్యులు (ఫైల్)

గాజులరామారం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం చౌరస్తా నుంచి కైలాస్‌హిల్స్ వరకు లక్షల రూపాయాలు వెచ్చించి డ్రైనేజీ బాక్సు నాలాలను అధికారులు ఏర్పాటు చేశారు. రోడ్డు మధ్యలో డ్రైనేజీ బాక్సు నాలాలు ఏర్పాటు చేసి 8 నెలలు గడుస్తున్నా ఇంతవరకు నూతన రోడ్డు నిర్మించలేదు. దీంతో స్థానికులు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మించకపోవడంతో వ్యాపార సముదాయాల వారు వాహనాల పార్కింగ్ కోసం ఈ రోడ్డునే వినియోగిస్తున్నారు. కొందరు ఏకంగా రోడ్డుపైనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మహాదేవపురం చౌరస్తాలో వంద ఫీట్ల రోడ్డు ఉన్నప్పటికీ డ్రైనేజీ కోసం రోడ్డు తవ్వి వదిలేయడంతో 50 ఫీట్ల రోడ్డే వినియోగంలో ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోందని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారిలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై మహాదేవపురం అసోసియేషన్ సభ్యులు పలు శాఖల అధికారులకు వినతి పత్రాలు అందించినా ఫలితం లేదు. వెంటనే అధికారులు స్పందించి నూతన రోడ్డు నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

నూతన రోడ్డును నిర్మించాలి



మహాదేవపురం ప్రధాన రోడ్డు వంద అడుగులు ఉన్నా నలభై, యాభై అడుగుల రోడ్డే ప్రజలకు అందుబాటులో ఉంది. మిగతా రోడ్డును వ్యాపార సముదాల వారు ఆక్రమించి వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీనివల్ల చౌరస్తాలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకం చూస్తున్నాం. అధికారులు స్పందించి వెంటనే నూతన రోడ్డును ఏర్పాటు చేయాలి.

- దుగ్యాల ప్రసాద్, మహాదేవపురం, స్థానికుడు




మహాదేవపురం చౌరస్తాలో రోడ్డు తవ్వి వదిలేసిన దృశ్యం

షాపూర్‌నగర్ మార్కెట్ ఏర్పాటుకు ఆంజనేయులు కృషి

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద


ఆంజనేయులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద

గాజులరామారం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ మార్కెట్ ఏర్పాటుకు గుమ్మడి ఆంజనేయులు చేసిన కృషి మరువలేనిదని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సూరారం డివిజన్ టీఎస్‌ఐఐసీ కాలనీలో సోమవారం నిర్వహించిన గుమ్మడి ఆంజనేయులు దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, జీడిమెట్ల పారిశ్రామికవాడలో నాడు కార్మికుల ఆకలిని తీర్చిన గొప్ప వ్యక్తి గుమ్మడి ఆంజనేయులు అని కొనియాడారు. పేదల అభ్యున్నతి కోసం ఆంజనేయులు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారా యణ, మాజీ కార్పొరేటర్ బట్ట కృష్ణ, వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సిద్ధిక్, సురేశ్, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఫలహారం బండ్ల ఊరేగింపు


ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమికాలనీలో ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు గణేష్ నేత

గచ్చిబౌలి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో సోమవారం ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శివసత్తుల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, డప్పుచప్పుళ్లతో కాలనీల్లో సందడి వాతావరణం నెలకొంది. తారానగర్, లింగంపల్లి, నల్లగండ్ల, కొండాపూర్ శ్రీరాంనగర్, ఆదర్శనగర్, గోపీనగర్, నేతాజీ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు వైభవంగా వేడుకలు జరుపుకున్నారు.

హఫీజ్‌పేట్‌లో..

మియాపూర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతంగౌడ్ ఆధ్వర్యంలో బోనాలు, ఫలహార బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరయ్యారు.

వివేకానందనగర్‌లో..

హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అమ్మవారి ఆలయాల్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద భాస్కర్‌రావు, భద్రయ్య, జగదీష్‌గౌడ్, రవీందర్, నరహరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో..

బోనాల పండుగలో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ జన్మభూమి కాలనీ, శివమ్మకాలనీ, ఇంద్రహిల్స్‌లో సోమవారం ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పూజలు చేసి ఫలహార బండి ఊరేగింపును ప్రారంభించారు.

కెమికల్ డంపింగ్

- గంపలబస్తీ, ఎస్‌వీ కో ఆపరేటివ్ సొసైటీలో విచ్చలవిడిగా పారబోత
- పట్టించుకోని ఐలా, పీసీబీ అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు




ఎస్‌వీ కో ఆపరేటివ్ సొసైటీలో కెమికల్ డంపింగ్ చేస్తున్న ప్రాంతం

జీడిమెట్ల, జూలై 21 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని గంపలబస్తీ, ఎస్‌వీ కో ఆపరేటివ్ సొసైటీలో కెమికల్ డంపింగ్ జోరుగా సాగుతోంది. ఐలా, కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు ఈ ప్రాంతంపై నిఘా పెట్టక పోవడంతో కొందరు వ్యక్తులు దర్జాగా కెమికల్స్‌ను భూమిలోకి డంపింగ్ చేస్తున్నారు. దీంతో పరిసర ప్రాంత ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు.

నాలాల్లో కెమికల్ వ్యర్థాలు..

జీడిమెట్ల పారిశ్రామికవాడను ఆనుకుని ఉన్న ఎస్‌వీ కో ఆపరేటివ్ సొసైటీలో కెమికల్ నాలా ప్రవహిస్తుంది. దాన్ని అదునుగా తీసుకున్న కొందరు జీడిమెట్ల, గాంధీనగర్, బాలానగర్, ఐడీఏ బొల్లారం, ఖాజీపల్లి, పటాన్‌చెరు పారిశ్రామికవాడల నుంచి ప్రమాదకరమైన కెమికల్స్‌ను డబ్బాలలో తీసుకువచ్చి నాలాల్లో డంపింగ్ చేస్తున్నారు. మరికొందరు డబ్బాల క్లీనింగ్ ముసుగులో తమ గోదాంలలోనే పెద్ద గుంతలు తీసి వ్యర్థ రసాయన జలాలను భూమిలోకి పంపిస్తున్నారు. దీని ఫలితంగా సమీప బస్తీలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎక్కడ బోరువేసినా కెమికల్ వాటర్ వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎస్‌వీ కో ఆపరేటివ్ సొసైటీ, గంపల బస్తీలలో రోడ్లను కబ్జాచేసి కెమికల్ డబ్బాలను నింపి పెట్టినా ఐలా అధికారులు, పీసీబీ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. తక్షణమే అధికారులు స్పందించి ఎస్‌వీ కో ఆపరేటివ్ సొసైటీ, గంపలబస్తీలలో కొనసాగుతున్న అక్రమ కెమికల్ డంపింగ్ కేంద్రాలను మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అక్రమ కెమికల్ గోదాంలను తొలగించాలి

జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని ఎస్‌వీ కో ఆపరేటివ్ సొసైటీ, గంపలబస్తీలలో అక్రమంగా నడుస్తున్న కెమికల్ గోదాంలను వెంటనే మూసివేయాలి. కెమికల్ గోదాంలలో గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తున్న వ్యర్థ రసాయనాల డంపింగ్‌తో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమైపోయాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

- మల్లారెడ్డి, రామిరెడ్డినగర్

కెమికల్ వాసనతో ఉండలేకపోతున్నాం

జీడిమెట్ల, గంపలబస్తీ, ఎస్‌వీ కో ఆపరేటివ్ సొసైటీలోని కెమికల్ కంపెనీలు, కెమికల్ గోదాంలతో సుభాష్‌నగర్ ప్రాంతంలో నివసించలేకపోతున్నాం. చుట్టు పక్కల ఉన్న కంపెనీల వారు తమ ప్రాంతంలో వ్యర్థ రసాయనాలను డంపింగ్ చేస్తున్నారు. దీంతో తాము తరచూ అనారోగ్యానికి గురవుతున్నాం. అక్రమ గోదాంలను అధికారులు తొలగించి ప్రజలకు రక్షణ కల్పించాలి.

- దుర్గారావు, సుభాష్‌నగర్

విద్యుత్ వైర్లు చోరీ

పేట్‌బషీరాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): అపార్టుమెంట్ స్టోర్ రూమ్‌లో దాచి పెట్టిన విద్యుత్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ పద్మానగర్ ఫేజ్-2లోని అపార్టుమెంట్ స్టోర్ రూమ్‌లో లక్ష రూపాయాల విలువ చేసే వైర్ల బెండలను ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారు. అపార్టుమెంట్ సూపర్‌వైజర్‌గా పనిచేసే బాబూగౌడ్ సోమ వారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాబూగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.


కంపెనీని సీజ్ చేసిన నవ్‌కార్ అసోసియేట్ న్యాయవాదులు

నకిలీ వాటర్ ట్యాంక్‌ల తయారీ కంపెనీ సీజ్

పేట్‌బషీరాబాద్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): దేవరాంజల్‌లోని నకిలీ వాటర్ ట్యాంకులను తయారు చేస్తున్న కంపెనీని పేట్‌బషీరాబాద్ పోలీసుల సహకారంతో నవ్‌కార్ అసోసియేట్‌కు చెందిన న్యాయవాదులు సీజ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ, 30 సంవత్సరాల నుంచి సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నీటి ట్యాంకులను అనుసరిస్తూ సుప్రీమో కంపెనీతో దేవరాంజల్‌లో జయధనలక్ష్మి కంపెనీ పేరుతో నకిలీ వాటర్ ట్యాంకులు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. సుప్రీం ఇండియా ట్రేడ్ మార్కు కాపీ రైట్స్‌ను ఉల్లంఘించినందుకు సుప్రీం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఢిల్లీ కమర్షియల్ కోర్టులో కేసు వేశారు. కోర్టు ఆదేశాల మేరకు నవ్‌కార్ అసోసియేట్‌కు చెందిన న్యాయవాదులు నమృతాజైన్, విజయాసోని, కృష్ణమణి, తివారుల బృందం దేవరాంజల్‌లోని జయధనలక్ష్మి కంపెనీని పేట్‌బషీరాబాద్ పోలీసుల సహాయంతో సోమవారం సీజ్ చేశారు. నకిలీ బ్రాండెడ్‌లతో మార్కెట్‌లోకి వస్తున్న వాటర్ ట్యాంకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారన్నారు.


మోజేష్ ఆరోగ్య వివరాలు తెలుసుకుంటున్న బండి రమేశ్

కాంగ్రెస్ కార్యకర్తకు బండి రమేశ్ పరామర్శ

హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ కార్యకర్త మోజేష్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోజేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులను కోరారు. త్వరలోనే కోలుకుంటావని మోజేష్‌కు రమేశ్ ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, సంతోష్, సలీం, శివచౌదరి, బాలరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.


యోగా సెంటర్ ప్రారంభోత్సవంలో జగన్ గురూజీ

యోగా విశ్వవ్యాప్తం: జగన్‌గురూజీ

హైదర్‌నగర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): భారతదేశానికి చెందిన యోగా నేడు విశ్వవ్యాప్తమైందని, ఇది దేశానికి దక్కిన గౌరవమని ప్రముఖ యోగా గురు జగన్ గురూజీ అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ వాకర్స్ అండ్ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫేజ్-3లోని ధనలక్ష్మి సెంటర్ నేతాజీ పార్కులో ఐదవ యోగా సెంటర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3, 5, 6, 9 లలో మొత్తం 300 మంది ప్రతిరోజూ యోగాలో పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం యోగా గురువును ఘనంగా నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం

హైదర్‌నగర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3లోని పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో 11 రోజుల పాటు మహారుద్రాభిషేకం, హోమాలు వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా సోమవారం ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.